# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :104 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: ఆదివారం 16-06-2024 | పేజీలు:4 వెల: 2.00


## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..
## 8 మంది నక్సల్స్ హతం

నారాయణపుర్: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపుర్‌లో ఇవాళ ఎన్‌కౌంటర్(ఎన్‌కౌంటర్) జరిగింది. ఆ ఎదురుకాల్పుల్లో 8 మంది నక్సలైట్లు, ఒక భద్రతా సిబ్బంది తయారు చేశారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. అబుజ్‌మాడ్ అడవుల్లో ఇవాళ ఉదయం ఎన్‌కౌంటర్ మొదలైంది. నారాయణపూర్, కంకేర్, దంతేవాడ, కొండగావ్ జిల్లాకు చెందిన భద్రతా దళాలు యాంటల్ నక్సల్ ఆపరేషన్ చేపడుతున్న సమయంలో ఎదురుకాల్పులు జరిగినట్లు రాయ్‌పూర్ సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఇంకా అక్కడ ఫైరింగ్ నడుస్తున్నట్లు చెప్పారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, 53 బెటాలియా ఐటీబీపీకి చెందిన దళాలు జూన్ 12వ తేదీన కూంబింగ్ ఆపరేషన్ మొదలుపెట్టాయి. ఎన్‌కౌంటర్‌కు చెందిన మరిన్ని వివరాలు అందాల్సి ఉంది.

# తెలంగాణలో భారీగా కలెక్టర్ల బదిలీలు




హైదరాబాద్,జూన్15: తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ జరిగింది. 20 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొద్దిరోజులకు తాత్కాలిక బదిలీలు జరిపింది. గత ప్రభుత్వ హయాంలో పలు స్థానాల్లో ఉన్నవారిని మార్చింది. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో బదిలీలు నిలిచిపోయాయి. ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం పాలనాపరమైన ప్రక్షాళనలో భాగంగా పెద్దఎత్తున మార్పులు చేసింది. వివిధ జిల్లాల కలెక్టర్లను బదిలే చేస్తూ కొత్తవారిని నియమిస్తూ ఆదేశాలు ఇచ్చింది. బదిలీ అయిన కలెక్టర్ల వివరాలు ఇలావున్నాయి. ఖమ్మం: ముజామిల్ ఖాన్, నాగర్‌కర్నూల్: సంతోష్, భూపాలపల్లి: రాహుల్‌శర్మ, కరీంనగర్: అనురాగ్ జయంతి, పెద్దపల్లి: కోయ శ్రీహర్ష, జగిత్యాల: సత్యప్రసాద్, మంచిర్యాల: కుమార్ దీపక్, మహబూబ్‌నగర్: విజయేంద్ర, హనుమకొండ: ప్రావీణ్య, నారాయణపేట్: సిక్తా పట్నాయక్, సిరిసిల్ల: సందీప్‌కుమార్ ఝా, భద్రాద్రి కొత్తగూడెం: జితేష్ వి పాటిల్, వికారాబాద్: ప్రతీక్ జైన్, కామారెడ్డి: ఆశిష్ సంగ్వాన్, నల్గొండ: నారాయణరెడ్డి, వనపర్తి: ఆదర్శ్ సురభి, సూర్యాపేట కలెక్టర్: తేజస్ నందలాల్ పవార్, వరంగల్: సత్య శారదాదేవి, ములుగు: దివాకరా, నిర్మల్: అభిలాష అభినవ్ ఉన్నారు. ఈ బదిలీల్లో పలువురు కలెక్టర్లను మార్చారు. సుమారుగా 20 జిల్లాలకు కలెక్టర్లను బదిలీ చేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా, ట్రాన్స్‌కో జేఎండీ సందీప్ కుమార్ ఝాను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా, అనురాగ్ జయంతిని కరీంనగర్ జిల్లా కలెక్టర్గా, నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను కామారెడ్డిజిల్లా కలెక్టర్‌గా, జితేష్ వి పాటిల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా, రాహుల్ శర్మను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా, పీ ప్రావీణ్యను వరంగల్ జిల్లా కలెక్టర్ నుంచి హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా, సత్యప్రసాద్‌ను ఖమ్మం అదనపు కలెక్టర్ నుంచి జగిత్యాల కలెక్టర్‌గా బదిలీ చేశారు. కోయ శ్రీహర్షను పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా, విజయేంద్ర బోయిని మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా, కుమార్ దీపక్‌ను మంచిర్యాల కలెక్టర్‌గా, ప్రతీక్ జైన్‌ను వికారాబాద్ కలెక్టర్‌గా, నారాయణరెడ్డి వికారాబాద్ కలెక్టర్‌గా, ఆదర్శ సురభిని వనపర్తి జిల్లా కలెక్టర్‌గా, తేజస్ నందలాల్‌ను సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా, సత్య శారదాదేవిని వరంగల్ జిల్లా కలెక్టర్‌గా, దివాకర్‌ను ములుగు జిల్లా కలెక్టర్‌గా, అభిలాష అభినవ్‌ను నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

# న్యాయమూర్తి నర్సింహారెడ్డి కమీషన్‌కు కేసీఆర్ లేఖ



హైదరాబాద్: విద్యుత్ కొనుగోలు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో అన్ని రకాల చట్టాలు, నిబంధనలు పాటిస్తూ ముందుకెళ్లామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ (కేసీఆర్) అన్నారు. కేంద్ర, రాష్ట్ర అనుమతులు సాధిస్తూ ముందుకెళ్లామని చెప్పారు. ఈఆర్సీ సంస్థలు వెలువరించిన తీర్పులపై కమీషన్లు వేయకూడదన్న విషయం కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. కమీషన్, చట్టవిరుద్ధమని ప్రభుత్వానికి సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విరుద్ధమని చెప్పారు. రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. విద్యుత్ కొనుగోలు విషయంలో న్యాయమూర్తి ఎల్. నర్సింహారెడ్డి కమీషన్‌కు కేసీఆర్ వివరణ ఇచ్చారు. ఈమేరకు కమీషన్‌కు 12 పేజీల లేఖ రాశారు. 'రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ రంగం నేపథ్యంలో ఉంది. కరెంటు సరిగా లేక లక్షలాదిగా వ్యవసాయ పంపుసెట్లు కాలిపోయిన పరిస్థితి. పారిశ్రామిక రంగంలో ప్రతి వారంలో కొన్ని రోజులు పవర్ హాలిడే ప్రకటన. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు సరిపోదు. తెలంగాణ విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్ఠానికి నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నాం. అన్ని రకాల అనుమతులు పొంది పురోగమించడం జరిగింది. రాజకీయ కక్షతో తనను, అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేయడానికే కమీషన్ వేశారు. మా ప్రభుత్వం గణనీయ మార్పుతో కరెంటు ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. మా మార్పును తక్కువ చూపించేందుకే ప్రభుత్వ ప్రయత్నాలు. పత్రికా విలేకరుల సమావేశంలో కమీషన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడింది. విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత. ఇరుపక్షాల మధ్య మధ్యవర్తిగా నిలిచిన నిజాలు నిగ్గుతేల్చాలి. అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు వెల్లడించాలి. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు అందించబడుతుంది. ఇప్పటికే నష్టం జరిగినట్లు.. ఆర్థిక నష్టాన్ని లెక్కిస్తున్నట్లు మీ మాటలు ఉన్నాయి. మీ విచారణలో నిష్పాక్షికత ఎంతమాత్రం కనిపించట్లేదు. నేను మీ ముందు హాజరైతే ఏం చెప్పినా ప్రయోజనం ఉండదు. మేం చెప్పిన వస్తువులను తీసుకుని వైదొలిగితే మంచిది. మీరు కమీషన్ బాధ్యల నుంచి వైదొలగాలని వినయపూర్వకంగా కోరుతున్నా' అంటూ కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు.

# ఇంకా భ్రమల్లోనే జగన్.. బుద్దా వెంకన్న



అమరావతి, చరిత్ర మరువని ఓటమి చవిచూసిన జగన్మోహన్ రెడ్డి ఇంకా భ్రమల్లోనే బతుకుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న విమర్శించారు. ఐదు సంవత్సరాలు కళ్ళు మూసుకున్నందునే నీకు ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు ఇవ్వలేదన్నారు. నాడు మండలి అవసరం లేదన్న జగన్ ఇప్పుడు అదే మనకు బలం అంటూ ఏ ముఖం పెట్టుకొని మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని ఆయన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. జగన్ పెద్ద సైకో అని మరోసారి నిరూపించుకున్నాడన్నారు. ఆనాడు అమరావతిని చంపేందుకు శాసన మండలిని రద్దు అన్నాడనీ, ఇప్పుడు అదే శాసన మండలిలో వైసీపీకి బలం ఉందని చిలక పలుకులు పులుకుతున్నాడన్నారు. శాసనమండలి రద్దును తనతో పాటు అందరూ సమిష్టిగా ఎదిరించామన్నారు. జగన్ వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్న ఆయన ఐదేళు కళ్లు మూసకుంటే మళ్లీ అధికారం అని కలలు కంటున్నాడన్నారు. అధికారంలో ఉండి కూడా ఐదేళ్లు కళ్లు మూసుకున్నాడనీ, అందుకే జగన్ ను భరించలేకే ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా ఇవ్వలేదన్నారు. అసలు నీ అవినీతి కేసుల్లో శిక్ష పడితే నీకు పోటీ చేసే అర్హతే ఉండదన్నారు. నీవంటే ఇష్టపడే ఉండవల్లి కూడా ఇదే మాట చెబుతున్నారనీ, పేదలకు పెన్షన్ విషయంలో కూడా జగన్ రాజకీయం చేశాడన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు సంక్షేమాన్ని ప్రారంభించి, మూడు నెలలు వెయ్యి చొప్పున ఏడు వేలు జూలైలో ఇస్తున్నారని తెలిపారు. జగన్ మాత్రం యేడాదికి 250 పెంచుతా అని.. అది కూడా అమలు చేయలేదన్నారు. సంపద సృష్టించడం చేతకాని జగన్ రాష్ట్రాన్ని అప్పుల ప్రదేశ్ గా మార్చాడన్నారు. చంద్రబాబు పెన్షన్ ను నాలుగు వేలు, ఆరు వేలు ఇస్తున్నారంటే ప్రజలపై ప్రేమ ఎవరికి ఉందో అర్ధం అవుతుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి ద్వారా సంపద సృష్టించడం చంద్రబాబుకు తెలుసు అని మరోసారి గుర్తు చేశారు. చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేస్తే వంద దేశాల్లో పోరాటం చేశారనీ, నిన్ను అరెస్టు చేస్తే నీ ఇంట్లో వాళ్లు కూడా పట్టించుకోరన్నారు. చంద్రబాబు హామీలు నెవేర్చారనీ,.. జగన్ నీ ముక్కును నేలకు తాకి క్షమాపణలు చెప్పు అని ఆయన డిమాండ్ చేశారు. వంశీ, కొడాలి నాని, అవినాష్ వంటి వారు చంద్రబాబు ను ఎన్నో వాగారనీ, తిట్టినా%ౌ% చంద్రబాబు వారిపై కక్ష వద్దంటున్న పెద్ద మనిషి అని తెలిపారు. చట్టపరంగా శిక్ష వేద్దామనే చంద్రబాబు అంటున్నారనీ, వంశీ వ్యాఖ్యలకు చంద్రబాబు ఊరుకున్నా%ౌ% ప్రజలు మాత్రం ఊరుకోరనీ హెచ్చరించారు. జగన్ జైలుకు వెళ్లడం, వైసిపి భూస్థాపితం అవడం ఖాయమన్నారు.

# బడ్జెట్ పద్దులపైనే అందరి దృష్టి



న్యూఢిల్లీ,జూన్15: వరుసగా మూడోసారి కొలువుదీరిన మోదీ సర్కార్, ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌పై కసరత్తు ప్రారంభించింది. త్వరలో ప్రారంభమయ్యే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కాకుండా.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ కసరత్తులో భాగంగా నార్త్‌బ్లాక్‌లోని ఆర్థిక శాఖ కార్యాలయంలో సందర్శకుల ప్రవేశంపై ఆంక్షలు ప్రారంభమయ్యాయి. సాధారణంగా ప్రతి ఏటా బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెడుతారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన 'ఓటాన్ అకౌంట్' బ్జడెట్ మాత్రమే ప్రవేశపెట్టాల్సి వచ్చింది. ఇది ఎన్నికలు ముగిసి, కొత్త ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే వరకు మాత్రమే అమల్లో ఉంటుంది. ఎన్నికల తర్వాత వచ్చే ప్రభుత్వానికే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అధికారం ఉంటుంది. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ గెలుపొంది సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే 2014, 2019 మాదిరిగా బీజేపీకి సొంతంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజారిటీ రాలేదు. గత రెండు పర్యాయాలు తాము కోరుకున్న రీతిలో బడ్జెట్‌ప్రవేశపెడుతూ వచ్చిన మోదీ సర్కారు, త్వరలో ప్రవేశపెట్టనున్న పూర్తిస్థాయి బడ్జెట్‌పై గుత్తాధిపత్యం కొనసాగిస్తుందా లేక మిత్రపక్షాల డిమాండ్లకు చోటిస్తుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. కొత్త ప్రభుత్వంలోనూ కీలకమైన ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మల సీతారామన్‌ను కొనసాగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఆర్థికశాఖ మంత్రిగా ఆమె ఇప్పటికే 6 పర్యాయాలు బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ రూపకల్పన సందర్భంగా వివిధ వర్గాలతో సమావేశాలు నిర్వహించడం, వారి ఆకాంక్షలను తెలుసుకుని తదనుగుణంగా బడ్జెట్ తయారుచేయడం ఆనవాయితీ. ఆ ప్రకారం రైతు సంఘాల నుంచి వ్యాపారవర్గాల వరకు అందరినీ కలుస్తుంటారు. ప్రస్తుతం ఆ ప్రక్రియ మళ్లీ మొదలైంది. అయితే బడ్జెట్‌పై కోటి ఆశలతో ఎదురుచూసేది మాత్రం వేతన జీవులే. రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి సంపాదించిన సొమ్ములో ఆదాయపు పన్ను రూపేణా కేంద్ర ప్రభుత్వం ముక్కుపిండి వసూలు చేయడంతో పాటు పరోక్షంగా అనేక రూపాల్లో పన్నుల దాడికి గురవుతుంటారు. వందలు, వేల కోట్లు ఆర్జించే వ్యాపార, పారిశ్రామిక వర్గాల్లో చాలా వరకు తప్పుడు లెక్కలు చూపించి పన్ను ఎగవేస్తుంటారు. ఈ పరిస్థితుల్లో సామాన్య వేతన జీవులు ప్రభుత్వం తమపై మోపుతున్న పన్ను భారాన్ని తగ్గిస్తుందా అని ఆశగా ఎదురుచూస్తుంటారు. ఇప్పటికే 6 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్‌పై వేతన జీవులకు సదభిప్రాయం లేదు. ఈసారైనా తమపై కరుణచూపి పన్ను శ్లాబుల్లో మార్పుల రూపంలోనో.. లేక పన్ను మినహాయింపుల రూపంలోనో ఊరట కల్గిస్తారా అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇదే మాదిరిగా వ్యవసాయ, వ్యాపార, తయారీ రంగాలవారు కూడా ఈ బ్జడెట్ ద్వారా తమకు లభించే ప్రోత్సాహకాలు, పన్ను రాయితీల గురించి ఎదురు చూస్తుంటారు. దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే ప్రభుత్వం వద్ద దండిగా నిధులుండాలి. ప్రభుత్వ గడించే ఆదాయంలో పన్నులు, సుంకాల రూపంలోనే ఎక్కువగా ఉంటుంది. పన్ను రేట్లు తగ్గిస్తే ఆదాయం తగ్గుతుంది. ఆదాయం తగ్గితే అభివృద్ధి తగ్గుతుంది. కాబట్టి ఇదొక అంతులేని కథలా కొనసాగుతుంది. మరోవైపు లోక్‌సభతో పాటు రాజ్యసభ 264వ సెషన్ జూన్ 27 నుంచి ప్రారంభమవుతుంది. అంటే లోక్‌సభ తొలి రెండు రోజులు సభ్యుల ప్రమాణ స్వీకారం, మూడో రోజు స్పీకర్ ఎన్నిక పూర్తిచేసిన తర్వాత రాజ్యసభ మొదలవుతుంది. అదే రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం ఉంటుందని పార్లమెంట్ వర్గాలు వెల్లడించాయి. ప్రతియేటా బడ్జెట్ సమావేశాల్లో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగించారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే రాష్ట్రపతి ప్రసంగం ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రసంగం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఏం చేయదల్చుకుందో చెప్పే ప్రయత్నం చేస్తుంది.

## ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

రాయపూర్,జూన్15: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపుర్‌లో మరోమారు ఎన్‌కౌంటర్ జరిగింది. ఎదురుకాల్పుల్లో 8 మంది నక్సలైట్లు, ఒక భద్రతా సిబ్బంది మృతిచెందారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. అబుజ్‌మాడ్ అడవుల్లో ఇవాళ ఉదయం ఎన్‌కౌంటర్ మొదలైంది. నారాయణపుర్, కంకేర్, దంతేవాడ, కొండగావ్ జిల్లాలకు చెందిన భద్రతా దళాలు యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపడుతున్న సమయంలో ఎదురుకాల్పులు జరిగినట్లు రాయ్‌పూర్ సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఇంకా అక్కడ్గ ÷రిరగ్ నడుస్తున్నట్లు చెప్పారు. డిస్టిక్ట్ర్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, 53 బెటాలియన్ ఐటీబీపీకి చెందిన దళాలు జూన్ 12వ తేదీన కూంబింగ్ ఆపరేషన్ మొదలుపెట్టాయి. ఎన్‌కౌంటర్‌కు చెందిన మరిన్ని వివరాలు అందాల్సి ఉన్నది.

# అంతా చూస్తుండగానే కొట్టి చంపేశారు... సీఎం రేవంత్ సీరియస్!



హైదరాబాద్,తెలంగాణలోని నారాయణపేట్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. పట్టపగలు అంతా చూస్తుండగానే ఒక యువకుడిని కర్రలతో మూకుమ్మడిగా దాడిచేసి అతని ప్రాణం తీశారు. భూతగాదాలే దీనికి కారణం అని తెలుస్తుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. అవును... నారాయణపేట జిల్లా, ఊట్కూరు మండలం, చిన్నపొర్ల గ్రామంలో దారుణ ఘటన జరిగిపోయింది. ఈ గ్రామానికి చెందిన ఎర్రగండ్ల లక్ష్మప్పకు ఇద్దరు భార్యలు ఉన్నారు. వారిలో మొదటి భార్య బాలమ్మ కుమారుడు సంజప్ప కాగా... రెండో భార్య తిమ్మమ్మ కుమారులు పెద్ద సౌరప్ప, చిన్న సౌరప్ప. అయితే... లక్ష్మప్పకు తొమ్మిది ఎకరాల భూమి ఉంది. దాన్ని ముగ్గురు కుమారులకూ సమానంగా పంచారు. అయితే.. పంపకాల్లో తమకు అన్యాయం జరిగిందంటూ పెద్ద భార్య కుమారుడు సంజప్ప కుటుంబ సభ్యులు 2022లో కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై కోర్టులో కేసు నడుస్తుంది. అయినప్పటికీ రెండో భార్య కుమారులు పొలాలను సాగు చేస్తున్నారు. దీంతో... వ్యవహారం కోర్టులో ఉందని చెబుతూ అభ్యంతరం తెలిపారు. ఈ నేపథ్యంలో... పెద్ద సౌరప్ప, ఆయన కుమారుడు సంజప్ప (28), చిన్న సౌరప్ప, అతని భార్య కవిత, గురువారం పొలం దున్నేందుకు వెళ్లారు. దీంతో విషయం తెలుసుకున్న లక్ష్మప్ప పెద్ద భార్య కుమారుడు సంజప్ప కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లి వారితో గొడవకు దిగారు. ఈసమయంలో కర్రలు రాళ్లతో దాడులు చేసుకున్నారు. ఈ క్రమంలోనే పెద్ద సౌరప్ప కుమారుడు సంజప్పపై అంతా చూస్తుండగానే ఒక్కసారిగా బలంగా దాడిచేశారు. దీంతో సంజప్ప సృహ కోల్పోయాడు. దీంతో బాధితుడిని మొదట నారాయణపేట, తర్వాత మహబూబ్ నగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా... గురువారం రాత్రి ఆస్పత్రిలోనే మృతి చెందారు. సంజప్పకు భార్య, మూడేళ్లలోపు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సమయంలో సంజప్పను కర్రలతో విచక్షణారహితంగా కొడుతున్న వీడియో వైరల్ గా మారింది. దీంతో పోలీసులు గ్రామంలో పికెట్ ఏర్పాటు చేశారు. ఈ సమయంలో నిందితు లపై కేసులు నమోదు చేసిన పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు చెబుతున్నారు. అయితే... తాము 100కి డయల్ చేసినా... కేవలం 15 కి.మీ. దూరానికి రావడానికి పోలీసులు 2 గంటల సమయం తీసుకున్నారని మృతుడి చిన్నమ్మ ఆరోపించారు. దీంతో ఈ వ్యవహారం సీఎం రేవంత్ సీరియస్ గా స్పందించారు. ఈ నేపథ్యంలో ఊట్కూర్ ఎస్సైని ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు తెలుస్తుంది. మరోవైపు 108 వాహనం వచ్చినప్పటికీ బురద కారణంగా ముందుకు వెళ్లలేకపోయిందని తెలుస్తుంది. ఈ క్రమంలో స్థానికంగా ఉన్న ఒకతను ట్రాక్టర్ పంపడంతో అందులోనే తీసుకొచ్చారని అంటున్నారు. పోలీసులు తక్షణమే స్పందించి ఉంటే సంజప్ప బ్రతికి ఉండేవాడని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.

## శ్రీవారి సేవలో కేంద్ర మంత్రి కుమార స్వామి..

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా తిరుమల చేరుకున్న ఆయన శనివారం ఉదయం సుప్రభాత సేవ సమయంలో శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# మోదీ సర్కార్ ఏ క్షణంలోనైనా కూలిపోవచ్చు...



న్యూఢిల్లీ: నరేంద్ర మోదీ సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అది త్వరలోనే కుప్పకూలుతుందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే (మల్లికార్జున్ ఖర్గే) అన్నారు. శనివారంనాడు మీడియాతో మాట్లాడుతూ, ప్రజలు మోదీ మైనారిటీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, అది ఏ సమయంలోనైనా కూలిపోవచ్చని అన్నారు. "కేంద్రంలో బలహీనమైన, కిచడీ ప్రభుత్వం ఉంది. పేకముక్కల్లా ఎప్పుడైనా కుప్పకూలొచ్చు. అయితే ఎప్పుడు అనేదే ప్రశ్న. ఏం జరుగుతుందో చూద్దాం" అని ఖర్గే పేర్కొన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కూలిపోగా మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించడం ఇదే మొదటిసారి కాదు. ఎన్నికల ఫలితాల అనంతరం కూడా సరైన సమయంలో 'సరియైన నిర్ణయాన్నిఇండియా' కూటమి తీసుకుంటుందని చెప్పారు. ఇటీవల వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 240 సీట్లు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా విజయం సాధించింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీకి దూరంగా ఉండిపోయింది. అయితే, చంద్రబాబునాయుడు, నితీష్ కుమార్, చిరాగ్ పాశ్వాన్, ఏక్నాథ్ షిండే వంటి ఆటగాళ్లతో కలిసి మెజారిటీ మార్క్ (272)ను దాటింది. నరేంద్ర మోదీ రాజకీయ కెరీర్‌లో బీజేపీ సొంతగా ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సీట్లు గెలుచుకోకపోవడం ఇదే ప్రథమం. కాగా, 2019లో 52 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎన్నికల్లో 99 సీట్లు గెలుచుకుని తమ బలాన్ని పెంచుకుంది. కాంగ్రెస్ సారథ్యం 'ఇండియా' బ్లాక్ 234 సీట్లు గెలుచుకుని లోక్‌సభలో బలమైన విపక్షంగా నిలిచింది.

# ఇళ్ల నమూనాలను పరిశీలిస్తున్న ప్రభుత్వం

ఖమ్మం,తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రకటించినా, ఎన్ఇనకల కారణంగా ఇంకా పట్టాలకు ఎక్కించలేదు. దీంతో ఇప్పుడు ప్రజలు తమకు ఇల్లు ఎప్ఉడు వస్తాయని ఎదురు చూస్తున్నారు. పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం కూడా కసరత్తు ప్రారంభించింది. ఇన్నాళ్లూ ఎన్నికల కోడ్ కారణంగా ముందు కదలని పక్రియను ఇప్పుడు వేగవంతం చేసి ప్రజలకు ఇచ్చిన హామీని ఇలబెట్టుకోవాలని చూస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో పేదలకు ఇల్లు ఒకటి. ఇప్పటికే ప్రజాపాలన పేరుతో అర్హుల నుంచి అప్లికేషన్లు తీసుకున్నారు. అయితే ఇచ్చిన హామీని అమలు చేస్తామని గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పదేపదే హామీ ఇస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు కూడా ఇస్తామని అంటున్నారు. ఇందిరమ్మ ఇళ్లు కావాలని అభ్యర్థిస్తూ 83 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. వాటిని ఇప్పటి వరకు స్క్రూటీ్న చేయలేదు. ఇప్పుడు వాటిని వడపోసి అసలైన లబ్దిదారుల జాబితాను సిద్ధం చేయాల్సి ఉంది. ఓవైపు ఈ పక్రియ సాగుతుండగానే మరో వైపు అసలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఎలా ఉండాలనే అంశంపై అధ్యయనం ప్రారంబిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డబుల్ బెడ్రూమ్ పేరుతో ఇళ్లు నిర్మించి ఇచ్చారు. ఇప్పుడు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. తాత్కాలిక బడ్జెట్‌లో కూడా దీనికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఈ పథకం కోసం రూ.7740 కోట్లు కేటాయించారు. అంతే కాకుండా ఈ పథకాన్ని కూడా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మంలో ప్రారంభించారు. ఈ పథకానికి హడ్కో వెయ్యికోట్ల రుణాన్ని కూడా మంజూరు చేసింది. ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు ముందుక సాగలేదు. ఇప్పుడు వాటిని త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో వివిధ రాష్టాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ల నమూనాలు పరిశీలించనున్నారు. ఆయా రాష్టాల్లో లబ్దిదారుల ఎంపిక, ఇళ్ల నిర్మాణం, వాటి కోసం చెల్లిస్తున్న నిధులు అన్నింటిపై అధ్యయనం చేసి ఓ సరికొత్త మోడల్‌ను తయారు చేయనున్నారు. దాని ప్రకారం పథకాన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ సర్కారు భావిస్తోంది. దీని కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. ఏడాదికి నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన. దానికి తగ్గట్టుగానే నిధులు కేటాయిస్తోంది. ఐదేళ్లలో ఇరవై లక్షలకుపైగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నది ప్లాన్. ఒక్కో నియోజకవర్గానికి ఒక ఏడాదిలో 3500 ఇళ్లు నిర్మించనున్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే లాటరీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేస్తే వివాదాలు లేకుండా పక్రియ పూర్తి చేయవచ్చనే లోచన ప్రభుత్వం ఉంది. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను స్క్రూటీ్న చేసి లబ్దిదారులను ఎంపిక, ఇటు ఇళ్లపై అధ్యయనం అన్నీ మూడు నెలల్లో పూర్తి చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిశ్చయించింది. తాము ఇచ్చిన హామీ మేరకు ఇల్లను నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. జాగా ఉంటే 5 లక్షలు, లేనివారికి ఇళు నిర్మించి ఇస్తామని అన్నారు.

# బీజేపీలోకి వైసీపీ రోజా?


అమరావతి,ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయా..? మూలిగే నక్కపై తాడిపండు పడిన చందంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి మరో బిగ్ షాక్ తగలబోతుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వైసీపీ అధికారంలో ఉన్నపుడు అధికార మదంతో కొందరు మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు రెచ్చిపోయారు. ప్రతిపక్ష తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన పవన్ కల్యాణ్ పై బూతులతో దండయాత్ర చేశారు. చంద్రబాబు ఫ్యామిలీని సైతం వదల్లేదు. భువనేశ్వరితో పాటు నారా లోకేశ్, బాలకృష్ణ వంటి నేతలపైనా అనుచిత వ్యాఖ్యలు చేశారు. అధికారంలో ఉన్నాం.. మ'నల్ని ఎవరూ ఏమీ చెయ్యలేర'న్న అహంతో విర్రవీగారు. మొదటి నుంచి వీరి ప్రవర్తనను జాగ్రత్తగా పరిశీలిస్తూ వచ్చిన ప్రజలు ఓటు ద్వారా దిమ్మ తిరిగే షాకిచ్చారు. గత ఐదేళ్ల కాలంలో బూతులతో ప్రతిపక్ష పార్టీ నేతలపై రెచ్చిపోయిన నేతలందరూ ఓటమి పాలయ్యారు. తెలుగుదేశం కూటమి భారీ విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, ప్రతిపక్ష పార్టీల నేతలపై ఇష్టారీతిలో వ్యాఖ్యలు చేసిన వారిని వదిలేది లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. దీనితో అధికారంలో ఉన్నప్పుడు బూతులతో ప్రతిపక్ష నేతపై రెచ్చిపోయిన వైసీపీ నేతలో వణుకు మొదలైంది. ఈ క్రమంలో కొందరు నేతలు వైసీపీని వీడి సేఫ్ జోన్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర మంత్రులు, దేశంలో ఎన్డీయే పక్ష పార్టీల నేతలు హాజరయ్యారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు, పవన్, మోదీల మధ్య అనుబంధాన్ని చూసిన వైసీపీ నేతలు రాబోయే రోజుల్లో వైసీపీకి గడ్డుకాలమేన నిర్ధారణకు వచ్చారు. అధికారంలో ఉన్నపుడు చంద్రబాబు, పవన్ పై బూతులతో రెచ్చిపోయిన కొడాలి నాని, వల్లభనేని వంశీ, ఆర్కే రోజా, అంబటి రాంబాబు, అనిల్ కుమార్ యాదవ్ వంటి నేతల్లో ఆందోళన మొదలైంది. అధికారంలో ఉండగా అక్రమాలు, అరాచకాల కారణంగా తమ అరెస్ట్ ఖాయమని వారు కోరుకుంటున్నారట. చంద్రబాబు యాక్షన్‌లోకి'కముందే వైసీపీని వీడి సేఫ్ జోన్‌లోకి వెళ్లాలని ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు దిగడం. ఈ విషయంలో ఆర్కే రోజా ముందు వరుసలో ఉన్నట్లు ఏపీ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. చంద్రబాబు, పవన్ కల్యాణ్ పై అధికారంలో ఉన్నప్పుడు ఆర్కే రోజా తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన విషయం తెలిసిందే. రోజాపై తెలుగుదేశం నేతలతో పాటు జనసేన నేతలుసైతం ఆగ్రహంతో ఉన్నారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన నాటినుంచి ఆర్కే రోజా ఎక్కడా కనిపించలేదు. వినిపించలేదు. ఆమె చెన్నై వెళ్లారా? బెంగళూరు వెళ్లారా అనే విషయంపైనా స్పష్టత లేదు. పోలింగ్ రోజే రోజా తన ఓటమిని అంగీకరించి, వైసీపీపై విమర్శలు గుప్పించారు. ఆ తరువాత ఓట్ల లెక్కింపు రోజున కౌంటింగ్ ప్రారంభమైన కొద్ది గంటలకే ఓటమి తథ్యమని అర్థం చేసుకుని రోజా అక్కడి నుండి వెళ్లిపోయారు. మీడియాతో కూడా మాట్లాడలేదు. అంతే అప్పటి నుంచి ఇప్పటి వరకూ రోజా అజ్ఞాత వాసం చేస్తున్నారు. వైసీపీని వీడి సేఫ్ పార్టీలోకి చేరాలన్న ఉద్దేశంతో ఉన్నారని ఆమె వర్గీయులు చెబుతున్నారు. రోజాకు తెలుగుదేశం, జనసేన తలుపులు ఎప్పుడో మూసుకుపోయాయి. ఇక మిగిలింది బీజేపీ మాత్రమే. అందుకే ఆమె కమల గూటికి చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు అంటున్నారు. అందులో భాగంగానే మూడో సారి ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని మోడీకి, మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు అభినందనలు తెలుపుతూ రోజా ట్వీట్లు చేశారు. ఈ ట్వీట్ల ద్వారా బీజేపీ వర్గాలతో టచ్ లోకి వెళ్లి ఆ పార్టీ గూటికి చేరాలని ఆమె విశ్వ ప్రయత్నాలు చేసే పరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు. అయితేఅవేమంత ఫలించే అవకాశాలు పెద్దగా లేవనీ అంటున్నారు. మొత్తం మీద రోజా వైసీపీకి దూరం జరిగితేనే తనకు సేఫ్ అని అనుకుంటున్నది మాత్రం వాస్తవం.

# పశ్చాత్తాపం లేని కంగనా...



న్యూఢిల్లీ,చండీగఢ్ విమానాశ్రయంలో ఈ నెల ఆరవ తేదీన ఒక అరుదైన అసాధారణ ఘటన జరిగింది. అందరికీ సుపరిచితమైన హిందీ సినిమా నటి కంగనా రనౌత్‌ను, అక్కడ భద్రతా విధుల్లో గల కుల్వీందర్ కౌర్ అనే సిఐఎస్ఎఫ్ జవాన్ విమర్శిస్తూ చెంప మీద కొట్టారు. అట్లా ఎందుకు చేసారో, కంగనాపై తన విమర్శ ఏమిటో ఆ జవాన్ అక్కడే తీవ్ర స్వరంతో మాట్లాడుతూ చెప్పారు. తను చెప్పిన కారణం ఈ విధంగా ఉంది: నరేంద్ర మోడీ ప్రభుత్వం 2020లో తెచ్చిన వ్యవసాయ చట్టాలకు నిరసనగా రైతులు 2020 21లో ఆందోళన చేసినపుడు కంగనా రనౌత్ వారిని దేశద్రోహులు, ఖలిస్థానీలు, నక్సలైట్లని నిందించారు. అదే ఆందోళనలో పాల్గొన్న మహిళా రైతులను రూ.100, రూ.200 తీసుకుని కూర్చున్న కిరాయి స్త్రీలన్నారు. అపుడు ఆందోళన చేసిన మహిళలలో ఈ జవాన్ కుల్వీందర్ కౌర్ తల్లి కూడా ఉన్నారు. ఆ పరిస్థితులలో అట్ల ఆందోళన చేసిన నా తల్లిని, ఇతర స్త్రీలను వంద, రెండొందలు నిర్వహించి ధర్నాలో కూర్చున్న కిరాయి మహిళలు అంటావా అన్నది ఆ జవాన్, కంగనాకు వేసిన ప్రశ్నలు. విమానాశ్రయంలో జరిగిన ఈ ఘటన వీడియో, సంబంధిత ఇతర వీడియోలు, వార్తలను ఎందరు చూస్తున్నారో గాని, అదే ఆరవ తేదీ నుంచి మొదలుకొని దేశ విదేశాలలో చర్చోపచర్చలు విస్తృతంగా సాగుతున్నాయి. ఇప్పటికైతే సిఐఎస్ఎఫ్ అధికారులు కుల్వీందర్‌ను సస్పెండ్ చేసి విచారణ జరుపుతున్నారు. విడిగా పంజాబ్ పోలీసులు తనపై కేసు నమోదు చేశారు. అరెస్టు వార్తలు నిజం కాదని సిఐఎస్ఎఫ్ డిఐజి వినయ్ కాజ్లా ఆదివారం నాడు స్పష్టం చేశారు. తన పక్షాన కుల్వీందర్ బయట ఏమీ మాట్లాడలేదు. కంగనా వరుసగా మూడు రోజులు మాట్లాడారు. అదేమిటో క్లుప్తంగా చూద్దాం. ఘటన జరిగిన వెంటనే ఢిల్లీ చేరుకుని తాను క్షేమంగా ఉన్నానని, అయితే పంజాబ్‌లో తీవ్రవాదం, ఉగ్రవాదం మళ్లీ పెరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. తర్వాత 24 గంటల పాటు కుల్వీందర్‌కు వివిధ వర్గాల నుంచి మద్దతు వ్యక్తమవుతుండగా, కంగనా కోసం బాలీవుడ్ నటులతో సహా ఎవరూ మాట్లాడలేదు. దానితో ఆమె రెండవ రోజున నిరసనగా, మీకు ఏదైనా జరిగితే ఇట్లానే ఉంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దానితో కొందరు ఆ ఘటనను ఖండించారు. మరొక వైపు కుల్వీందర్ పక్షాన వ్యాఖ్యలు అదే విధంగా కొనసాగుతున్నాయి గతంలో తన మాటలకు కుల్వీందర్‌లో కలిగిన భావోద్వేగాలే కారణమంటున్నారని, అందుకోసం ఆమెను సమర్థించటం సరైనదయితే, అత్యాచారాలు, హత్యలు చేసే వారికి కూడా ఏవో భావోద్వేగాలు ఉంటాయని, ఆ కారణంగా నేరస్థులను కూడా సమర్థిస్తారని మూడవ రోజు అన్నారు. ఈ మొత్తం ఉదంతంలో గమనించవలసిన విషయాలు కొన్నాయి. విమానాశ్రయంలో జరిగిన ఘటనను పురస్కరించుకుని ముందుకువెళ్లి కొన్నయితే, 2020 21 నాటి మోడీ ప్రభుత్వపు రైతు చట్టాలు, అందుకు నిరసనగా రైతుల ఆందోళనకు సంబంధించినవి. ముందుగా విమానాశ్రయం సంగతి చూద్దాము. యథాతథంగా కుల్వీందర్ చర్య ఎంత మాత్రం సమర్థించలేనిది. వ్యక్తిగా తన భావోద్వేగాలు ఎటువంటివైనా, తానక్కడ యూనిఫాంలో విధులు నిర్వర్తిస్తున్నందున ఆ క్రమ శిక్షణను, విధి బాధ్యతలను ఉల్లంఘించటం సరికాదు. నిజంగా ఆమెను ఒక వెల్లువలా సమర్థిస్తున్న సామాన్యులు, రైతులు, రైతుల సంఘాల వారు, సామాజిక ప్రముఖులు, కళాకారులు, యాక్టివిస్టులలో అనేకమంది తన ఆగ్రహ కారణాన్ని బలంగా సమర్థిస్తూనే, విధి నిర్వహణలో ఉండి అట్లా చేయరాదనే అంటున్నారు. తన చర్యపై విచారణ జరుపుతూనే అది స్పష్టంగా, నిష్పక్షపాతంగా సాగాలని కోరుతున్నారు. సిఐఎస్ఎఫ్ డిఐజి వినయ్ కాజ్లా మాట్లాడినపుడు కూడా, గతంలో జరిగిన దాని పట్ల కుల్వీందర్‌లో ఆగ్రహం గూడుకట్టుకుని ఉందని, ఈ సందర్భంలో అది ఒక్కసారిగా తన్నుకు వచ్చినట్లు ఆమెతో మాట్లాడినపుడు తాను గుర్తించానని, తప్పకుండా విచారణ జరపగలమని అనడం గమనించదగ్గది. రైతు ఉద్యమ నాయకుడు మహేంద్రసింగ్ టికాయత్, ఇతర రైతు సంఘాల నాయకులు కూడా ఈ మూడు రోజులలో పోలీస్ డిజిపి అధికారులను కలిసి నిష్పక్షపాత విచారణను నిర్వహించారు. అదే సమయంలో కుల్వీందర్‌కు తమ పూర్తి మద్దతు ప్రకటించింది. దీనంతటికీ మూల కారణం కంగనా రనౌత్ అయినందున ఇపుడు తన గురించి విచారించాము. చండీగఢ్ ఘటన నుంచి మొదలుకొని మూడు రోజులలో తన వైఖరి ఏమిటి? కుల్వీందర్ చర్య సమర్థించరానిది అయినా, ఆ చర్య వెనుక గల కారణాలను గుర్తించకపోగా, పంజాబ్‌లో తీవ్రవాదం, ఉగ్రవాదం ఇంకా పెరుగుతున్నాయి. వ్యవసాయ చట్టాలు, రైతుల సమస్యలు, మహిళా రైతుల ఆందోళన, ఆ దరిమిలా తన వ్యాఖ్యల వల్ల కుల్వీందర్ వంటి రైతుబిడ్డల మనసులు గాయపడి స్పందించడం వంటివన్నీ ఆమెకు తీవ్రవాదం అంటే తీవ్రవాదం, తీవ్రవాదం పెరగడం కనిపిస్తున్నాయన్న మాట కుల్వీందర్ చర్యకు ఇంత విస్తృతమైన మద్దతు ఎందుకు లభిస్తున్నదనే ఆలోచన అయినా తనకు లేకపోయింది. అందుకే మూడవ రోజున మరొక వితండవాదనకు పూనుకున్నారు. తనను రోజు బలపరచినందుకు అంతకు ముందు తోటి నటులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గమనించదగినదేమంటే ఈ కాలమంతా ఆమెకు సమాజం నుంచి కాదు గదా కనీసం తన స్వంత పార్టీ అయిన బిజెపి నుంచి కూడా మద్దతు లభించలేదు. హోం మంత్రి అమిత్ షా అయినా ఆ ఘటనను ఖండించలేదు. తాను లోగడ ఆ మాటలు తొందర పాటు అన్నానని, వాటిని ఉపసంహరించుకుంటున్నానని ఆమె ఒక్క మాట ఇపుడు అని ఉంటే సమస్య సమసిపోవటమే గాని తనపై గౌరవం కలుగుతుంది. కానీ ఇప్పుడు అందుకు విరుద్ధంగా ప్రవర్తించి మరింత వ్యతిరేఖతను కొనితెచ్చుకున్నారు. గతానికి వెళితే, 2020 వ సంవత్సరంలో మోడీ ప్రభుత్వం చేసిన మూడు వ్యవసాయ చట్టాలు, అవి ధనిక వ్యాపారులకు లాభం కలిగించి తమకు నష్టం చేయగలవంటూ ఉత్తరాది రైతులు 2020 21లో సాగిన సుదీర్ఘమైన ఉద్యమం, చివరకు మోడీ ఆ చట్టాలను ఉపసంహరించుకుంటూ రైతులకు పార్లమెంటులో క్షమాపణలు చెప్పడం జరిగింది. అందుకు సంబంధించిన వివరాల్లోకి ఇక్కడ వెళ్ళనక్కర్లేదు గాని, ఆ సందర్భంలో స్వయంగా మోడీ ఆ రైతులను ఖలిస్థానీలు, నక్సలైట్లు వగైరా మాటలతో నిందించటాన్ని గుర్తు చేసుకోవాలి. ఆయనకు, బిజెపికి వీరాభిమానురాలైన కంగన కూడా అదే ధోరణిలో అపుడు ట్వీట్లు, ప్రకటనలు చేశారు. ఆందోళనకారులు రైతులు కారు టెర్రరిస్టులు. వాళ్లు దేశాన్ని విభజించాలని చూస్తున్నారు. దేశం ముక్కలు ముక్కలైతే చైనాకు స్వాధీనం చేసుకోవాలనుకుంటున్నారు అన్న ఆమె ట్వీట్లలో ఒకటి. ఆందోళన చేస్తున్న మహిళా రైతులు 100, 200 రూపాయలు తీసుకుని ఆ పని చేస్తున్నారన్నది మరొకటి. మోడీ మాటలకే ఆగ్రహించిన రైతులు, దేశ ప్రజలు కంగన వ్యాఖ్యలను ఆమోదించగలరా? ఆమె వ్యాఖ్యలపై అప్పుడే ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. రైతుల సమస్యలు ఇంకా కొనసాగటమే గాక వారికి మోడీ ఇచ్చిన హామీలు నేటికీ నెరవేరలేదు. ఈ నిరసనలే మొన్నటి లోక్‌సభ ఫలితాలలో, అంతకు ముందు అసెంబ్లీ ఫలితాలలో ప్రతిఫలించాయి. గురువారం నాటి కుల్వీందర్ చర్యకు ఈ నేపథ్యమంతా ఉంది. కంగన లోక్‌సభకు పోటీ చేసి గెలిచిన మండీ నియోజకవర్గం పంజాబ్‌కు పొరుగునే గల హిమాచల్‌ప్రదేశ్‌లో ఉంది. అందువల్ల గాని, ఇతరత్రానైనా తనకు ఆ చట్టాల మంచి చెడులేమిటో, రైతుల ఆందోళన ఎంత న్యాయబద్ధమైనదో తెలియకపోయే అవకాశమే లేదు. అయినప్పటికీ ఆ చట్టాలను తన కారణాలతో తాను బలపరచదలచుకుంటే అది ఆమె స్వేచ్ఛ. ఆ ప్రకారం రైతులను విమర్శించవచ్చు కూడా. కానీ ఆ విధమైన వ్యాఖ్యలు చేయడమంటే తన స్వభావం, వ్యక్తిత్వం ఎటువంటివో గ్రహించవచ్చు. అందుకే ఆమెపై ఆ రోజుల్లో విమర్శలు వెలువడ్డాయి, అప్పటి ఆగ్రహంతో ఇప్పటికీ రగిలిపోతున్న కుల్వీందర్, క్రమశిక్షణకు విరుద్ధమని తెలిసి కూడా, తన ఆగ్రహాన్ని ఆ విధంగా ప్రదర్శించారు. స్వయంగా తన తల్లి ఆందోళనకారి కావటం, తన సోదరుడు రైతు నాయకుడవటం, తన రైతు కుటుంబ నేపథ్యం ఆమెను నిగ్రహం కోల్పోయేట్లు చేశాయి. దేశ విదేశాలలో చర్చగా మారిన ఈ ఉదంతం కనీసం ఇప్పటికైనా కంగనా వంటి వారిని పశ్చాత్తాప పడేట్టు చేసి, ప్రధాని మోడీ వ్యవసాయ విధానాలను మార్చగలిగితే సంతోషించాలి.

# వయనాడ్‌ను వదులుకోనున్న రాహుల్?



న్యూఢిల్లీ,మొన్నటి సార్వత్రిక ఎన్నికల ఫలితాల తరవాత కాంగ్రెస్‌లో మరోమారు ఆశలు చిగురిస్తున్నాయి. కొంచెం కష్టపడితే మోడీని గద్దె దించవచ్చన్న ధీమాలో ఉన్నారు. ఇప్పుడున్న ఎన్‌డిఎ పక్షాలను లాగితే ప్రభుత్వం తమే అన్న ఆలోచనలో కాంగ్రెస్ అగ్రనేతలు ఉన్నారు. మరోవైపు ప్రియాంకను ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకని వచ్చే ప్రయత్నాలు దాదాపుగా ఖరారు అయ్యాయి. రాహుల గాంధీ వయనాడ్‌కు రాజీనామా చేస్తే అక్కడ ప్రియాంకను నిలబెట్టేందుకు కసరత్తు జరుగుతున్నట్లు సమచారం. వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ ఈ స్థానానికి రాజీనామా చేయనున్నారని, ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఇదే హాట్ టాపిక్‌గా మారింది. కేరళలోని వయనాడ్ నుంచి ఎంపీగా ఎన్నికైన రాహుల్ గాంధీ.. ఆ స్థానానికి ఇవాళో, రేపో రాజీనామా చేస్తారనే ప్రచారం నడుస్తోంది. దీనిపై రాహుల్ గాంధీ త్వరలోనే తన నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి. టీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ రెండు చోట్ల నుంచి పోటీ చేశారు. కేరళలోని వయనాడ్, ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీ రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లోనూ రాహుల్ ఎంపీగా పోటీ చేశారు. ఈ రెండు చోట్లా రాహుల్ భారీ మెజార్టీతో గెలుపొందారు. అయితే, నిబంధన ప్రకారం.. ఎన్నికల ఫలితాలు విడుదలైన రెండు వారాల్లో ఏదో ఒక స్థానానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ లోక్‌సభ స్థానానికి రాజీనామా చేస్తారని తెలుస్తోంది. ఇటీవల వయనాడ్ నియోజకవర్గంలో పర్యటించారు రాహుల్.. వయనాడ్, రాయబరేలీ నియోజకవర్గ ప్రజలకు సంతోషంగా ఉండే నిర్ణయం తీసుకుంటానని ప్రకటించారు. మరి రాహుల్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. రాహుల్ గాంధీ వయనాడ్ పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేస్తే ఆ చోటు నుంచి ఎవరు పోటీ చేస్తారనే చర్చ కూడా అప్పుడే ప్రారంభమైంది. వయనాడ్ నియోజకవర్గానికి రాహుల్ రిజైన్ చేస్తే.. అక్కడి నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. లేదంటే కేరళకు చెందిన సీనియర్ నేతను అక్కడి నుంచి పోటీకి దించే అవకాశం కూడా ఉందంటున్నారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడాలంటే యూపీలో కాంగ్రెస్ పుంజుకోవడం అనివార్యం. అందుకే.. రాహుల్ గాంధీ రాయబరేలీ స్థానంలోనే కొనసాగాలని యూపీ కాంగ్రెస్ నేతలు పట్టుబడుతున్నారు. దీంతో రాహుల్ సైతం రాయబరేలీ వైపే మొగ్గు చూపుతున్నారు. దీనిపై ఒకటి రెండు రోజుల్లోనే నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. ఈ క్రమంలో తాజాగా ప్రియాంకా వయనాడ్ నుంచి బరిలోకి దిగుతారని ప్రచారం జరుగుతున్నది. రాహుల్ తన సోదరి కోసం వయనాడ్ స్థానానికి రాజీనామా చేయనున్నారని, దీంతో అక్కడ జరిగే ఉపఎన్నికలో ప్రియాంక పోటీచేస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. 2019లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ప్రియాంక.. అప్పుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వారణాసి నుంచి ప్రధాని మోదీపై పోటీచేస్తారని ప్రచారం జరిగింది. అమెకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వకపోవడంతో అదంతా ఒట్టి ప్రచారమేనని తేలిపోయింది. తర్వాత 2022లో జరిగిన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచార బాధ్యతలను తన భుజాలపై వేసుకున్నారు. విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తానే ముఖ్యమంత్రి అభ్యర్థినంటూ పేర్కొన్నారు కూడా. కానీ, తర్వాత ఆ మాటలను వెనక్కి తీసుకున్న ఆమె.. ఎన్నికల్లో పోటీచేయడం లేదని ప్రకటించారు. ఇక తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తన తల్లి సోనియా గాంధీ ఇన్నాళ్లూ ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలి నుంచి పోటీచేస్తారని అంతా అనుకున్నారు. కానీ అక్కడ రాహుల్ పోటీచేసి విజయం సాధించారు. అయితే కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాహుల్.. వయనాడ్‌ను అట్టిపెట్టుకుని రాయ్‌బరేలి స్థానానికి రాజీనామా చేస్తారనే ప్రచారమూ జరిగింది. అయితే ఇప్పుడు వయనాడ్‌పూ ఆయన వదిలిపెడతారని చర్చ జరుగుతున్నది. దీంతో ఇక్కడ ప్రియాంకను నిలబెట్టి దక్షిణాదిలో మరింతగా ప్రచారం చేయాలని చూస్తున్నారు.

### టూవీలర్‌ను ఢీకొన్న బస్సు: ఒకరు మృతి

రాజన్నసిరిసిల్ల,రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రుద్రంగి గ్రామ శివారులో ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు యువకుల్లో గండి అజయ్(19)అక్కడికక్కడే మృతి చెందాడు. బోయిని సంతోష్ అనే మరో

# గ్రామాల్లో రాజకీయ సందడి

హైదరాబాద్/అమరావతి, సార్వత్రిక ఎన్నికల ఘట్టం ముగియడంతో ఇరు తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ రాజకీయ సందడి మొదలయ్యింది. వచ్చేది స్థానిక ఎన్నికల కాలం కావడంతో ఛోటామోటా నేతలు ఇప్పటికే హడావిడి చేస్తున్నారు. ఎపిలో కొత్తగా ఎంపికయిన ఎమ్మెల్యేలు కూడా గ్రామాల బాట పడుతున్నారు. ప్రజలను కలిసి కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు. దీంతో తెలంగాణతో పాటు ఎపిలోనూ రాజకీయ సందడి మొదలయ్యింది. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో రాజకీయ పార్టీల సందడి జోరుగా కనిపించింది. అయితే అది ప్రచారమే కావడం వల్ల ఇప్పుడు అసలుసిసలుగా రాజకీయం ఉండబోతున్నది. ఇచ్చిన హామీల మేరకు ప్రజలు కూడా నిలదీసే పరిస్థితి కనిపిస్తోంది. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్, ఎంపిలు, ఎమ్మెల్యేలు ప్రజలకు దన్యవాద కార్యక్రమాలల్లో ఉన్నారు. జిల్లాల్లో ప్రజాక్షేత్రంలోకి వెళ్లి బలోపేతం కావడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఒక్కో పార్టీ ఒక్కో పేరిట ప్రజల్లోకి వెళ్లి తమ వాణిని వినిపిస్తు న్నాయి. తెలంగాణ మొత్తం అభివృద్ధి చెందిందన్న ప్రచారంతో ప్రజలను బురిడీ కొట్టించిన బిఆర్ఎస్ నేతలు గ్రామాల్లో తలెత్తుకునే పరిస్థితి లేదు. ఎమ్మెల్యేలు జనంలో ఉండాలన్న అధికార పక్షం ఆదేశాన్ని తూచా తప్పకుండా పాటిస్తున్నారు. తమ ప్రభుత్వాల పాలన, పార్టీ కార్యక్రమాలు, లక్ష్యాలు, పనితీరును వివరించడానికి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనపై వివరిస్తూ బీజేపీ నేతలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. గెలిచిన వారు ఎపిలో ప్రజలను నేరుగా కలుసుకునేలా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు ప్రజలను కలిసి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నారు.

# వ్యూహం ఇదే!?

అమరావతి,ఏపీలో ఎన్నికల ఫలితాల అనంతరం భారీ ఓటమి చవి చూసిన వైసీపీ నేతలు ఇప్పుడిప్పుడే కోరుకుంటున్నారని అంటున్నారు. ఈ క్రమంలో ఎన్నికల ఫలితాలపై తీవ్ర విషాదంగా స్పందించిన జగన్ సైతం తేరుకుని.. వరుస సమీక్షని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ వరుసగా భేటీలు నిర్వహించారు. ఈ సమయంలో లోక్ సభ, రాజ్యసభ ఎంపీలతో జగన్ భేటీ కానున్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నారని తెలుస్తుంది. వాస్తవానికి ఏపీ అసెంబ్లీలో వైసీపీకి బలం లేకపోయినప్పటికీ... శాసనమండలిలో భారీ మెజారిటీ ఉన్న సంగతి తెలిసిందే. ఆ అవకాశాన్ని కచ్చితంగా సద్వినియోగం చేసుకోవాలని జగన్ భావిస్తున్నారు. ఇదే సమయంలో ప్రలోభాలకు లొంగొద్దని సూచిస్తున్నారు. అదేవిధంగా రాజ్యసభలో టీడీపీకి ఒక్క ఎంపీకూడా లేని పరిస్థితి. వైసీపీ మాత్రం 11 ఎంపీలతో బలమైన పార్టీగా రాజ్యసభలో ఉంది. మరోపక్క లోక్ సభ లోనూ 4గురు ఎంపీలను ఆ పార్టీ కలిగి ఉంది. మొత్తంగా పార్లమెంట్ ఉభయ సభల్లోనూ వైసీపీ 15 మంది ఎంపీలను కలిగి ఉంది. కాగా.. టీడీపీ లోక్ సభలో మాత్రమే 16 మంది ఎంపీల మెజారిటీ కలిగి ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ బలంపై ఆ పార్టీ కీలక నేత విజయసాయి రెడ్డి క్లారిటీ ఇచ్చారు. విధానాల వారిగా కేంద్రంలో బీజేపీకి తమ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ క్రమంలో కేంద్రంలో నెంబర్ గేం చాలా కీలకంగా మారిన నేపథ్యంలో... బీజేపీతో ఉన్నంతలో సఖ్యతగానే ముందుకు పోవాలని జగన్ భావిస్తున్నారని అంటున్నారు. 2019-24 మధ్యకాలంలో బీజేపీకి మద్దతుగా నిలిచిన విషయాన్ని గుర్తుచేస్తున్నారని తెలుస్తుంది!ఆ సమయంలో వారితో ఉన్న అనుబంధం మేరకు.. బీజేపీ నాయకత్వంపై జగన్ కు పూర్తి అవగాహన ఉందని అంటున్నారు. పైగా జగన్ పై మోడీకి పాజిటివ్ అభిప్రాయం ఉందని.. ఈ నేపథ్యంలో కేంద్రంలో బీజేపీతో సమయానుకూలంగా వ్యవహరించాలని జగన్ భావిస్తున్నారని అంటున్నారు. ఇదే విషయాన్ని తన పార్టీ లోక్ సభ, రాజ్యసభ ఎంపీలతో జగన్ చర్చించనున్నారని సమాచారం!దీంతో... ఏపీలో టీడీపీ బలంగా ఉన్నప్పటికీ, ఎన్డీయే కూటమిలో కీలకంగా ఉన్నప్పటికీ.. వైసీపీకి బీజేపీతో వచ్చే నష్టం కానీ, ఇబ్బందులు కానీ ఉండకపోవచ్చని అంటున్నారు పరిశీలకులు. మరి జగన్ వ్యూహాలు ఇంకెలా ఉండబోతున్నాయి.. జగన్ విషయంలో మోడీ ఆలోచనలు ఎలా ఉండనున్నాయనేది వేచి చూడాలి!

# రాష్ట్రంలో ముమ్మరంగా వ్యవసాయ పనులు

నిజాబాద్,ప్రస్తుత వాతావరణం చూస్తుంటే ఇంకా ఎండాకాలం కొనసాగుతున్నట్లు గా ఉంది. అడపాదడపా వర్షాలు పడుతున్నా పూర్తిస్థాయిలో వర్షాలు ఇంకా ప్రారంభం కాలేదు. తొలకరి సకాలంలో వచ్చినా విస్తృతంగా వర్షాలు పడడంలేదు. దీంతో ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేసేందుకు రైతులు సిద్దంగా ఉన్నారు. కొన్నిచోట్ల పత్తి నాటుకున్నారు. తొలకరి వర్షాలతో విత్తనాలు మొలకెత్తాల్సిన సమయమిది. మృగశిర కార్తె ప్రారంభంలోనే వర్షాలు కురియడం ఆనవాయితీ. అప్పుడే విత్తనాలు వేస్తారు. దుక్కులు దున్ని చాలా మంది రైతులు విత్తనాలు నాటుకునేందుకు సమాయత్తం అవుతున్నా తరుణంలో వర్షాలు మరింతగా పడాలని చూస్తున్నారు. కాల్వలు, ప్రాజెక్టుల్లోకి అప్పుడే నీరు చేరడం లేదు. చాలాచోట్ల ఎక్కువ మంది రైతులు వాణిజ్య పంట అయిన పత్తి పంటనే సాగు చేస్తారు. వర్షాకాలం ప్రారంభంలోనే రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఖరీఫ్‌కు సిద్ధమయ్యారు. రైతులకు సాగునీరు, పెట్టుబడి పథకం,బీమా పథకం అమలు చేయడం, పండిన ధాన్యం కొనుగోలు చేయడం వంటి పథకాలు పక్కాగా అమలయితే దేశంలో కరువు కాటకాలు ఉండవంటున్నారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడరని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించుకుని, అమలు చేసుకుంటున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. ఎన్నో ఇబ్బందులను అధిగమించి ముందుకు సాగుతుంటే బిఆర్ఎస్ వాళ్లు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో మాదిరిగా రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా విత్తనాలు, ఎరువులు ముందుగానే స్టాక్ పెట్టుకుంటున్నామని పేర్కొన్నారు. పండిన పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నమని పేర్కొన్నారు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రాన్ని జూన్ మొదటి వారంలోనే తాకాయి. ఈ సారి రుతుపవనాలు త్వరగానే వచ్చాయి. ఈసారి జూన్ నుంచి సెప్టెంబర్ వరకు వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే చాన్స్ ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. జూన్‌లో నెలలో మాత్రం సాధారణ వర్షపాతమే నమోదు కానుందని తెలిపింది. వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో రాష్ట్రంలో ఉష్ణోగ్రలకు కాస్త తగ్గాయి. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల రాకతో పలు జిల్లాల్లో వానలు పడ్డాయి. ఉరుములు, మెరుపుతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి.

### భారీ వర్షంతో వాగులో పడి గల్లంతయిన రైతు

వికారాబాద్, వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్‌లో భారీ వర్షం కురిసింది. వర్షాలకు జిల్లాలోని వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల చెట్లు విరిగిపడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాగా, మేకవనం పల్లి గ్రామం నుంచి అమ్రదికుర్దు వెళ్లే దారిలో ఉధృతంగా ప్రవహిస్తున్న బండ్ల వాగులో పడి ఓ రైతు గల్లంతయ్యాడు.

# ఆధార్ అప్‌డేట్‌కు మరో మూడు నెలల గడువు




హైదరాబాద్,ఆధార్‌ను వినియోగదారులు ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడానికి గడువును మరో మూడు నెలల వరకూ పొడిగిస్తున్నట్లు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఉడాయ్) ప్రకటించింది. గతంలో ఇచ్చిన గడువు శుక్రవారం నాటికి ముగియడంతో ఈ తుది తేదీని మరో 3 నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని ఉడాయ్ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించింది. పెరిగిన గడువు ప్రకారం దేశంలోని ప్రజలు తమ ఆధార్ కార్డులోని వివరాలను 14 సెప్టెంబరు 2024 వరకూ ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు.ఆధార్ గుర్తింపు కార్డుల్లో చాలా ముఖ్యమైన డాక్యుమెంట్ కావడంతో బ్యాంకు ఖాతా ప్రారంభించడం దగ్గర నుండి వృద్ధాప్య పింఛను వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్దిదారుడిగా గుర్తించేంత వరకూ ఉపయోగపడుతోంది. అలాగ్ బస్ టిక్కెట్ బుకింగ్ నుండి ఎయిర్ బస్ టిక్కెట్ వరకూ, పాఠశాలల్లో అడ్మిషన్ల నుండి పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగంలో చేరేంత వరకూ ఆధార్ కీలకంగా మారింది. జననం నుండి మరణం వరకూ ప్రతీ దశలోనూ, ప్రతి విషయానికీ ఆధార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది. ఒక విధంగా చెప్పాలంటే ఆధార్ కార్డు అనేది ఒక వ్యక్తికి జాతక చక్రంగా మారింది. దీనిలో ఆ వ్యక్తి పేరు, జండర్, చిరునామా, వయస్సు, ఐరిష్, బయోమెట్రిక్ సమాచారం పూర్తిగా నిక్షిప్తమై ఉంది. ఆధార్‌కు ఉన్న ప్రాముఖ్యత కారణంగా, దానిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం ఎంతో ముఖ్యం. వ్యక్తిగత వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోకపోతే సదరు వ్యక్తి జాతకమే మారిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం నుండి ప్రైవేటు సంస్థల వరకూ ఎటువంటి ప్రయోజనం పొందాలన్నా ఆధార్ అవసరం. అలాగే ఆధార్ అప్‌డేట్ కూడా అందే అవసరం. ఆధార్ కార్డు తీసుకొని 10 సంవత్సరాలు దాటి ఉంటే అలాంటి వ్యక్తులంతా వీలైనంత త్వరగా వివరాలను అప్‌డేట్ చేయాలని పౌరులందరికీ ఉడాయ్ సూచించింది. వివరాలను నవీకరించడానికి అసరమైన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆధార్ ఉచితంగా అప్‌డేట్ చేసే సదుపాయం ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటులో ఉంది. ఒకవేళ ఆధార్ కేంద్రానికి వెళ్ళి వివరాలను నవీకరించుకోవాలంటే అందుకు కొంత ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

# ఈ నగరానికి ఏమైంది?.. ఒకే రోజు మూడు హత్యలు



హైదరాబాద్,నగరంలో ఎక్కడ జరిగిన ఘటనలు.. కలవరపాటుకు గురిచేశాయి. ఒకే రోజు మూడు హత్యలు జరగడంతో నగరవాసులు భయాందోళనలకు గురయ్యారు. ఆసిఫ్‌నగర్, బాలాపూర్‌లో యువకులు, చందానగర్‌లో వివాహితను హతమార్చారు. యూసుఫ్‌గూడ చెక్ పోస్ట్ కూడలి వద్ద కదులుతున్న బస్సు నుంచి దిగబోయి..ఓ ఇంటర్ విద్యార్థిని దుర్మరణం పాలైంది.

మెహిదీపట్నం: నడిరోడ్డుపై అందరూ చూస్తుండగానే ఓ యువకుడిని కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేసిన సంఘటన ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఏసీపీ కిషన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫ్‌నగర్‌లో నివసించే ముజాహిద్‌లో ఆగస్టు 27న హత్యకు సిద్ధమైంది. ఈ కేసులో ఆసిఫ్‌నగర్‌లో నివసించే అబ్దుల్ ఖుద్దూస్ (27) కూడా ఉన్నాడు. ఈ నేపథ్యంలో ముజాహిద్ సోదరులు గురువారం అర్ధరాత్రి సమయంలో ఆసిఫ్‌నగర్ క్రాస్ రోడ్ సమీపంలో ఖుద్దూస్ వెంటపడి.. దాడి చేసి పారిపోయారు. పోలీసులు స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడిన ఖుద్దూస్‌ను ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున అతడు మృతి చెందాడు.

గొంతు కోసి..

కొండాపూర్: చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వివాహిత హత్యకు గురైంది. ఇన్‌స్పెక్టర్ పాలవెల్లి తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటక రాష్ట్రం సేడం కోసం వచ్చిన విజయలక్ష్మి(32), కుటుంబంతో కలిసి వలస వచ్చింది.. నల్లాల లక్ష్మి విహార్ ఫేజ్ -1లో నివాసముంటూ స్థానిక అపర్ణ టవర్స్‌లో వంట మనిషిగా పని చేస్తూ.. భర్త, ఇద్దరు కుమారులతో కలిసి ఉంటున్నారు. శుక్రవారం మధ్యాహ్నం దుండగుడి చేతిలో దారుణ హత్యకు గురైంది. హంతకుడు లింగంపల్లి కి చెందిన ఆటోడ్రైవర్ భరత్ అలియాస్ శ్రీనివాస్‌గౌడ్‌గా పేర్కొన్నాడు. మృతురాలి సోదరుడు సునీల్ శ్రీనివాస్ ఇద్దరి గౌడ్ నుంచి ఫైనాన్స్ తీసుకున్నాడని, ఆ విషయంలో మధ్య గొడవ జరిగి పోలీసు కేసు వెళ్లగా, ఇటీవలే లోక్ అదాలత్‌లో కేసును ఉపసంహరించుకున్నట్లు సమాచారం. ఈక్రమంలో శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లోకి చొరబడి కత్తితో విజయలక్ష్మి గొంతు కోసి చంపేశాడు. హత్యకు గల కారణాలపై వివిధ కోణాల్లో విచారిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ పాలవెల్ చెప్పారు. కాగా, హంతకుడు శ్రీనివాస్‌గౌడ్ పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది.

మాట్లాడుదామని పిలిచి..

బడంగ్‌పేట, మాట్లాడుదామని పిలిచి.. ఓ యువకుడిని దారుణంగా చంపేశారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం హఫీజ్ నగర్‌కు చెందిన మహ్మద్ మున్నీర్ కుమారుడు మహ్మద్ సమీర్(19) డెకరేషన్ పనులు పనిచేస్తుంటాడు. సమీర్ తన ఇంట్లో ఉన్న మహిళ కోసం తరచుగా ఓ యువకుడు వస్తున్నాడని గమనించాడు. ఇక్కడికి రాకూడదని సమీర్ హెచ్చరించాడు. ప్రతి దానికీ అడ్డు తగులుతున్న సమీర్‌పై ఆ యువకుడు కక్ష పెంచుకున్నాడు. తనతో కలిసి సమీర్‌ను హత్య చేయడానికి ప్లాన్ వేశాడు. ఐదుగురు యువకులు కలిసి హాఫీజ్‌నగర్‌లో ఉన్న సమీర్‌కు ఫోన్ చేసి మాట్లాడుకుందామని పిలిచారు. రాయల్ కాలనీ గుర్రం చెరువు దగ్గరకు రావాలని చెప్పడంతో వారు చెప్పినట్లుగానే సమీర్ అక్కడికి చేరుకున్నాడు. అప్పటికే కాపు కాసి ఉన్న ఐదుగురు సమీర్‌పై కత్తులతో దాడి చేసి పారిపోయారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి, బాలాపూర్ సీఐ భూపతితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రాణాలతో కొట్టు మిట్టాడుతున్న సమీర్‌ను వైద్యశాలకు తరలిస్తుండగా, మార్గమధ్యలో చనిపోయాడు. కేసు దర్యాప్తులో ఉంది.

అయ్యో..అక్క ఎక్కలేదు

వెంగళరావునగర్, అక్క బస్సు ఎక్కలేదని.. కదులుతున్న బస్సు కిందకు దిగబోయిన ఓ ఇంటర్ విద్యార్థిని.. చక్రాల కిందపడి దుర్మరణం పాలైంది. అయితే బస్సును ఆపమన్నా.. ఆపలేదని.. తన చెల్లి ప్రాణాలు పోవడానికి డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని మృతురాలి అక్క కన్నీటిపర్యంతమైంది. ఈ విషాద ఘటన యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం..బోరబండ సఫ్దర్‌నగర్‌కు చెందిన దినసరి కూలీ ఎండీ సలీం, ఆరిఫా సుల్తానా దంపతులకు ఐదుగురు సంతానం. నలుగురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఇద్దరు కూతుళ్లు జువేరియా(17), మసీరా మెహ్రీన్(16) యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్ వద్ద ఉన్న ఓ కాలేజీలో చదువుతున్నారు. మసీరా మెహ్రీన్ ఇంటర్ మెదటి సంవత్సరం సీసీ చదువుతోంది. అక్కాచెల్లెళ్లు ఇద్దరూ కలిసి శుక్రవారం కాలేజీకి వెళ్లారు. క్లాసులు ముగిశాక.. ఇంటికి వెళ్లేందుకు కాలేజీ సమీపంలోని బస్టాప్ వద్దకు తోటి తో కలిసి వచ్చారు. అంతలో కేపీహెచ్‌బీ డిపోకు చెందిన సికింద్రాబాద్ నుంచి బోరబండ వెళ్లే 10వై రూట్ నంబర్ బస్సు వచ్చి ఆగింది. ఇప్పటికే ప్రయాణికులతో బస్సుగా ఉంది. మసీరా మెహ్రీన్ బస్సు ఎక్కగా.. ఆమె అక్క జువేరియా బస్సు ఎక్కలేకపోయింది. అక్క ఎక్కలేదు..బస్సు ఆపండంటూ.. మెహ్రీన్ డ్రైవర్‌కు చెప్పినా..అతను వినిపించుకోలేదు. యూసుఫ్‌గూడ మలుపు వద్దకు వచ్చేసరికి..మసీరా మెహ్రీన్ బస్సు నుంచి కిందకు దూకేసింది. కిందపడిన మెహ్రీన్‌ను చూసిన తోటి స్నేహితులు బిగ్గరగా కేకలు వేసినా.. డ్రైవర్ గోవింద్ పట్టించుకోలేదని సోదరి ఆరోపిస్తున్నది. కింద పడ్డ మెహ్రీన్ తల పై నుంచి బస్సు ముందు, వెనుక టైర్లు వెళ్లిపోయాయి. దీంతో మెహ్రీన్ అక్కడికక్కడే మృతి చెందింది. కళ్లెదుటే చెల్లి బస్సు చక్రాలు కింద నలిగి ప్రాణాలు కోల్పోవడంతో జువేరియా నిర్ఘాంతపోయి గుండెలవిసేలా రోదించింది. సమాచారం అందుకున్న మధురానగర్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి, క్లూస్ టీంతో ఘటనస్థలానికి చేరుకున్నారు. మెహ్రీన్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం గాంధీ మార్చురీకి అవకాశం ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డ్రైవర్ నిర్లక్ష్యంతోనే: మృతురాలి అక్క జువేరియా

నేను బస్సెక్కలేకపోయిన దానిని గ్రహించిన చెల్లెలు మసీరా మెహ్రీన్ బస్సును ఆపాలని డ్రైవర్‌ను అనేకసార్లు కోరింది. డ్రైవర్ నిర్లక్ష్యంగా ఉండటంతో..చెల్లి మసీర మెహ్రీన్ నా కోసం బస్సు నుంచి రోడ్డు పైకి దూకింది. ఇది చూసి బిగ్గరగా కేకలు వేశా. బస్సు కింద చెల్లి పడి ఉందని అర్థనాదాలు చేసినా..డ్రైవర్ వినిపించుకోలేదు. యూసుఫ్‌గూడ నిమ్స్‌మేకు వెళ్లే మలుపు వద్ద వేగంగా అజాగ్రత్తలో నడిపి... చెల్లి ప్రాణాలు పోవడానికి డ్రైవరే కారణం. చెల్లి కింద రోడ్డు పై పడిన వెంటనే డ్రైవర్ బస్సు సడన్ బ్రేక్ వేసి ఆపితే..చెల్లి ప్రాణాలు దక్కేవి.

# ప్రైవేట్ స్కూళ్ల బెడద పోవాలన్నదే ధ్యేయం



నల్గొండ,రాబోయే నాలుగున్నరేళ్లలో తెలంగాణను దేశంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు.ప్రైవేట్ స్కూళ్లను మూసివేసి.. ప్రభుత్వ పాఠశాలలన్నీ తెరుచుకోవాలనేది తమ ప్రభుత్వ నినాదమని అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పంప్ హౌస్, ప్రాజెక్టు రిజర్వాయర్‌ను పరిశీలించారు. నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రికి పూర్ణ కుంభంతో అధికార యంత్రాంగం స్వాగతం పలికారు. బ్రాహ్మణ వెల్లంల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కను నాటి విద్యార్థులతో మంత్రి కోమటిరెడ్డి అక్షరాభ్యాసం చేయించారు. మంత్రితో పాటు ఎమ్మెల్యే వేముల వీరేశం, కలెక్టర్ దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 10 ఏళ్లయిందని.. అసలైన రాష్ట్రం డిసెంబర్ 3న తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే వచ్చిందని చెప్పారు. విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించిదని అన్నారు.ఫాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు విద్యా వ్యవస్థను పటిష్ట పరచడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. వచ్చే మూడేళ్లలో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తామని ఉద్ఘాటించారు. మాజీమంత్రి మల్లారెడ్డి అనురాగ్, గురునానక్ యూనివర్సిటీల పేరుతో దోచుకుంటున్నారని ఆరోపణలు చేశారు. ఈ పాఠశాలలోనే ఏడోతరగతి వరకు తాను చదివానని... తల్లిదండ్రుల తర్వాత పుట్టిన ఊరు చాలా గొప్పదని అన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని చెప్పారు. విద్యార్థులు పెద్దపెద్ద కలలు కని సాకారం చేసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అనంతరం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును మంత్రి సందర్శించారు. వచ్చే నాలుగు నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీసుకొచ్చి ప్రాజెక్ట్‌ను ప్రారంభించుకుందామని తెలిపారు. డిసెంబర్ లోపు ఈ ప్రాజెక్టులో పూర్తిగా నీళ్లు నింపుతామని అన్నారు. ఇక్కడి చెరువు వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. నార్కట్‌పల్లి డిపోనకు మరో వారం రోజుల్లో 20 కొత్త బస్సులు రాబోతున్నాయని చెప్పారు. మూడు -నాలుగేళ్లలో మూసీ నదిని సుందరీకరిస్తామని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు ప్రగతి భవన్, ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని విమర్శించారు. కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు, విద్య గురించి కేసీఆర్ తన పాలనలో ఏనాడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. దక్షిణ తెలంగాణను కేసీఆర్ చిన్నచూపు చూశారని.. అందుకు నిదర్శనమే మొన్నటి లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# వేట నిషేధ పరిహారం ఏది?



అమరావతి,సముద్రంలో చేపల వేటపై ఉన్న నిషేధం శుక్రవారం నుంచి తొలగనుంది. అయితే ఇంత వరకు పరిహారానికి సంబంధించిన మొత్తం మత్స్యకారులు చేరలేదు. జాబితాలో ఇంకా పూర్తి స్థాయిలో సిద్ధంకాలేదని, ప్రభుత్వ ఆమోదం ముద్ర పడలేదని అధికారులు చెబుతున్నారు. దీనితో రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారులలో ఆందోళన. ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు 61 రోజుల పాటు చేపల వేటపై ప్రభుత్వం వేట నిషేధాన్ని అమలు చేస్తోంది. వేటకు దూరంగా ఉంటున్న మత్స్యకారులకు ప్రభుత్వం 61 రోజుల కాలానికి రూ.10వేలు చొప్పున పరిహారం అందిస్తోంది. మే 16న డబ్బులు జమ చేయాలంటే, ఈ ఏడాది ఎన్నికల సంఘం అనుమతులతో కొంత ఆలస్యంగా లబ్ధిదారుల సర్వే చేసింది. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అధికారులు ప్రాథమిక జాబితాను సిద్ధం చేశారు. అయితే పరిహారం జాబితాకు ప్రభుత్వ ఆమోద ముద్ర లభించలేదు.

వేట నిషేధ భృతి కోసం లబ్ధిదారుల సర్వే మే రెండో తేదీ నుంచి నిర్వహించింది. మూడు, నాలుగు తేదీల్లో డేటా వెరిఫికేషన్, ఎంట్రీ చేశారు. ఆరు నుంచి పదో తేదీ వరకు లబ్ధిదారుల వివరాలను నవశకం పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారు. 14న సచివాలయాల్లో జాబితాలను ప్రదర్శించారు. 15 నుంచి 17వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించారు. 18, 19న అభ్యంతరాలను పరిష్కరించారు. మే 22న లబ్ధిదారుల వడపోత, జాబితా తయారీ. రెండో తేదీ నాటికి ప్రాథమిక జాబితా పూర్తయింది. ఆ జాబితా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 1,30,128 మంది మత్స్యకారులను నమోదు చేశారు. వీరిలో ప్రాథమికంగా 1,05,387 మందిని అర్హులుగా పేర్కొన్నారు. మత్స్యకార భరోసాకు గత ప్రభుత్వం విధించిన వివిధ కారణాలతో 24,741 మందిని అనర్హులుగా పెండింగ్‌లో ఉంచారు. వీటిని కొత్త ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన తర్వాత పరిహారం చెల్లింపుపై స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు.

పరిహారం చెల్లింపునకు డీజిల్ వాడకం మెలిక

మత్స్యకార భరోసా చెల్లింపునకు ప్రభుత్వం ఈసారి కొత్తగా డీజిల్ వాడకాన్ని మెలిక పెట్టింది. మత్స్యకారుల బోట్లకు ప్రభుత్వం ఏడాదికి లీటరుకు రూ.9 చొప్పున సబ్సిడీతో 300 లీటర్ల డీజిల్‌ను అందిస్తోంది. కనీసం వందను కూడా వినియోగించని వారిని అనర్హుల జాబితాలో చేర్చినట్లుగా ఉన్నాయి. పెండింగ్‌లో ఉన్న 24,741 మందిలో సుమారు 18 వేల మంది ఈ నిబంధనతో అనర్హులుగా మారినట్లు తెలుస్తోంది. ఈ నిబంధన ఉన్నా మొదటిసారి మినహాయింపు ఇచ్చారు. ఈ సంవత్సరం ఆ నిబంధనను అమలు చేయాలని నిర్ణయించి అందుకనుగుణంగా జాబితాను తయారు చేశారు. నిజానికి ఇందులో ప్రభుత్వ తప్పిదమే కనిపించింది. మత్స్యకారులకు సబ్సిడీ డీజిల్ ప్రతి జిల్లాలో ప్రత్యేకంగా పెట్రోల్ బంకలను ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వం కొందరు బంకు యజమానులకు సబ్సిడీ డబ్బులు సకాలంలో విడుదల చేయడం లేదు, సాంకేతిక కారణాలతో డీలర్లు మత్స్యకారులకు డీజిల్ నిలిపివేశారు. దీంతో వారు వేరే బంకుల్లో నుంచి కొనుగోలు చేసి చేపల వేటకు వెళ్లారు. ప్రభుత్వ తప్పిదంతో తమను అనర్హులుగా చేయడమేమిటని మత్స్యకారులు ప్రశ్నిస్తున్నారు. ఆ నిబంధనను తొలగించి చేపల వేటకు వెళ్లే ప్రతి ఒక్కరికి కొత్త ప్రభుత్వం పరిహారం అందించాలని మత్స్యకారులు కోరుతున్నారు.

కుటుంబపోషణ కోసం అప్పులు చేశాం : మెరుగు దావీదు, ఉప్పాడ

60 రోజుల పాటు బోటు, వలలు మరమ్మతులు పనులు చక్కబెట్టుకున్నాం. రెండు నెలలు కుటుంబపోషణ కోసం అప్పులు చేశాం. కొత్త ప్రభుత్వం స్పందించి వెంటనే పరిహారం అందించాలి. హామీ మేరకు పరిహారం రూ.20వేలు ఇవ్వాలి

15 రోజుల్లో పరిహారం జమ : కె.కరుణాకరరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి, కాకినాడ

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారులకు పరిహారం అందే విషయంలో జాప్యం జరిగింది. శుక్రవారంతో వేట విరామం సమయం ముగుస్తున్నందున మత్స్యకారులు యథావిధిగా చేపల వేటకు వెళ్ళవచ్చు. మరో 15 రోజుల్లో పరిహారం లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యే అవకాశం ఉంది.

## నకిలీ డాక్యుమెంట్లతో మోసం

హైదరాబాద్,నకిలీ డాక్యుమెంట్ సృష్టించిన కేసులో 13వ డివిజన్ కార్పొరేటర్ నరేందర్ కుమార్(నందు)ను మీర్ పేట్ పోలీసులు అరెస్టు చేశారు. చంపాపేట్ కు చెందిన కృష్ణ అనే వ్యక్తికి కొంగర కలాన్ లో ఉన్నటువంటి భూమికి సంబంధించిన నకిలీ డాక్యుమెంట్లు చూపించి రూ. 5 కోట్లకు అగ్రిమెంట్ చేశాడు. అయితే రిజిస్ట్రేషన్ చేయించమని అడుగగా చేయించకపోవడంతో కృష్ణకు అనుమానం కలిగింది. ఆ భూమికి భూ యజమాని వివరాలు తెలుసుకుని సంప్రదించగా తమ భూమి ఎవరికీ అమ్మలేదని, ఎవరి వద్ద డబ్బు తీసుకోలేదని సదరు యజమాని చెప్పడంతో మోసపోయానని భావించిన కృష్ణ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దాంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని గురువారం రాత్రి కార్పొరేటర్ నరేందర్ కుమార్ ను అరెస్టు చేశారు.

# మతోన్మాద శక్తులకు గుణపాఠం చెప్పిన యూపీ



లక్నో: ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లో మదబలంతో విర్రవీగిన కార్పొరేట్, మతోన్మాద శక్తులకు ఉత్తరప్రదేశ్ ప్రజలు, అక్కడి సామాజిక శక్తులు తగిన గుణపాఠం చెప్పాయని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బీ వెంకట్ అన్నారు. ఉత్తరప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన వెంకట్.. 80 స్థానాలున్న యూపీలో 43 స్థానాల్లో ఇండియా బ్లాక్‌ను గెలిపించి, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేను 37 స్థానాలకు పరిమితం చేయటం దేశవ్యాప్తంగా అభ్యుదయగాముకులకు, ప్రజాస్వామిక శక్తులకు గొప్ప స్ఫూర్తినిచ్చిందని అన్నారు.కార్పొరేట్, కమ్యూనల్ శక్తులకు యూపీలో సీట్లు తగ్గటంలో గ్రామీణ పేదలు, కార్మిక కర్షకులతో పాటు సామాజిక తరగతులు ముఖ్య భూమిక పోషించాయని చెప్పారు. రాముడి పేరుతో ముస్లిం వ్యతిరేకత, కుల ఇంజినీరింగ్‌తో ప్రజలను చీల్చడానికి మోదీ, యోగి ఎన్ని కుట్రలు, కుతంత్రాలకు పాల్పడినా ప్రజలు వారికి కర్రు కాల్చి వాత పెట్టారని అన్నారు. ఎన్నికలకు ముందుగా హిందూ మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టే చర్యల్లో భాగంగా మోదీ రామాలయాన్ని ప్రారంభించారని, ఆ రామాలయం నిర్మాణం జరిగిన చోట ఫజియాబాద్‌లో ఒక దళితుడిని జనరల్ సీటులో గెలిపించడం అసాధారణమని అన్నారు.కాగా.. ఆయన గెలుపు ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా, మతఉన్మాదాన్ని ప్రజలు తిప్పికొట్టేలా ఉందని అభివర్ణించారు. ఉన్మాదం కాదు ఉపాధి కావాలని, కార్పొరేట్ల కొమ్ము కాయటం కాదు, కష్టజీవుల, వ్యవసాయ కార్మికుల వెతలు మార్చండనే వాదన ముందుకు రావడం హర్షించదగ్గ పరిణామమని వెంకట్ చెప్పారు. బీజేపీకి పరోక్షంగా సహకరించాలనుకున్న బీఎస్పీనీ ప్రజలు ఈసారి తిరస్కరించారని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఎస్పీకి ఎన్నడూ లేనంతగా ఓటింగ్ 9.7పర్సంటేజ్ పడిపోయిందని అన్నారు. బిజెపినే కాదు దానికి మిత్రపక్షాలుగా ఉన్న వారందరికీ ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు.గత పది సంవత్సరాలుగా యూపీలో రాజ్యాంగ హక్కులు అమలు కావడం లేదని అన్నారు. కార్పొరేట్ కమ్యూనల్ శక్తులు స్వైర విహారం చేస్తున్నాయని, అభివృద్ధి పేరుతో లక్షలాది ఎకరాల భూములు చిన్న సన్నకారు రైతుల నుండి బలవంతంగా లాగేసుకుంటున్నారని వెంకట్ గుర్తు చేశారు. మోడీ, యోగి మొదలు ఆర్ఎస్ఎస్, బిజెపిలు మైనారిటీల మీద చేస్తున్న దాడులు విద్వేషపూరితమైన వ్యాఖ్యలకు దేశమే కాదు, ప్రపంచమే నివ్వెరపోయిందని అన్నారు. ఇటువంటి స్థితిలో వచ్చిన ఈ ఫలితాలు దేశానికి ఒక ఆశా కిరణంగా నిలబడతాయని అన్నారు.బిజెపికి ఎంపీ స్థానాలు తగ్గినా, హిందుత్వ ప్రమాదం మాత్రం తగ్గలేదని కార్పోరేట్ల మద్దతు కొనసాగుతున్నదని అన్నారు. ప్రజలు చైతన్యంతో ఇచ్చిన ఈ ఫలితాల ఆసరాగా ఇండియా బ్లాక్ పార్టీలు మతోన్మాద శక్తులను అరికట్టే విధంగా, సామాజిక న్యాయం సాధిన కోసం, కార్మిక కర్షక వ్యవసాయ కార్మిక ఉద్యమాల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హిందుత్వం మతోన్మాదానికి వ్యతిరేకంగా సైతాంతిక కృషి స్వతంత్రంగాను కలిసొచ్చే సంఘాలతో సమైక్యంగాను నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత ఉపాధ్యక్షులు బ్రిజిలాల్ భారతి, యూపీ రాష్ట్ర అధ్యక్షులు సతీష్ కుమార్, రాష్ట్ర నాయకులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సుంకేసుల బ్యారేజ్ నుంచి శ్రీశైలంకు నీటి విడుదల

కర్నూలు :కర్నూలు జిల్లాలోని సుంకేసుల బ్యారేజ్ నుంచి శ్రీశైలంకు శనివారం నీటి విడుదల చేశారు. కర్నూలు జిల్లాలో గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. వీటితో పాటు కర్ణాటక ఎగువ ప్రాంతాన వర్షాలు కురుస్తుండడంతో హగరి, వేదవతి నదుల నుంచి ఆర్డీఎస్ కు నీరు చేరుతుంది. ఈ నీరు నేరుగా సుంకేసుల బ్యారేజ్ కు చేరుతుంది. దీంతో సుంకేసుల బ్యారేజ్ లో నీటి నిల్వలను కనిష్ట స్థాయిలో ఉంచుకొని, వచ్చిన నీటిలో 15,131 క్యూసెక్కుల నీటిని దిగువన నదిలోకి వదులుతున్నారు. ఆ నీరు నేరుగా శ్రీశైలం జలాశయంకు చేరుతుంది. ఇక జలాశయంలో 34 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి.



Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com